# బీఆర్ఎస్‌తోనే బంగారు భవిత

**భవిష్యత్ బాగుండాలంటే కేసీఆర్‌ను మళ్లీ గెలిపించాలి**

**మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్**



మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్


చాయ్ చేస్తూ ఓట్లు అడుగుతున్న పువ్వాడ


బీఆర్ఎస్‌లో చేరుతున్న పారా ఉదయ్‌కిరణ్

ఖమ్మం, నవంబర్ 21: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ ప్రజల భవిత బంగారుమయంగా ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. అందుకని మన భవిష్యత్ బాగుండాలంటే బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించుకొని కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఖమ్మం నగరంలో మంగళవారం పర్యటించిన ఆయన.. 33, 34 డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నమూనా బ్యాలెట్‌ను చూపిస్తూ ఈవీఎంలో మొదట ఉన్న కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తుమ్మల చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దన్నారు.

### ప్రైవేట్ ఉద్యోగులకు అండగా ఉంటా..

ప్రైవేట్ ఉద్యోగులకు అండగా నిలుస్తానని మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో మంగళవారం ప్రైవేట్ ఉద్యోగ సంఘం(టీపీయుఎస్) ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్ మారేపల్లి వెంకట్ ఆధ్వర్యంలో 2 వేల మంది ప్రైవేట్ ఉద్యోగులతో కలిసి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో అజయ్‌కుమార్ మాట్లాడారు. భవిష్యత్ లో ప్రైవేట్ ఉద్యోగుల ఉద్యోగాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని అన్నారు. రెహమాన్, కోటి, రామకృష్ణ, నరేంద్ర గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ 45వ డివిజన్ నందు అజయ్‌కుమార్ మంగళవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. స్టేషన్‌రోడ్‌లో పాన్‌షాప్ పాన్ కట్టి, చెప్పుల దుకాణం వద్ద చెప్పులు కుట్టి, హోటల్‌లో చాయి చేసి అక్కడ ప్రజలకు అందిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మహిళలు, చిన్నారులతో సెల్ఫీలు దిగుతూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్పొరేటర్ బుడిగెం శ్రీనివాస్, నాయకులు వీరభద్రం, పొన్నం వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, విజయ్ పాల్గొన్నారు.

### తుమ్మలను శాశ్వతంగా గండుగలపల్లి పంపాలి

తుమ్మలను ఎన్నికల్లో ఓడించి శాశ్వతంగా గండుగలపల్లి పంపించాలని పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరం 15వ డివిజన్ నందు అజయ్‌కుమార్ రోడ్‌షో చేపట్టారు. ఖమ్మం, పాలేరు ప్రజలు వెళ్ళగొడితే ఇక్కడికి మళ్ళీ వచ్చారని, ఈసారి శాశ్వతంగా తీర్పు ఇవ్వాలని కోరారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాగభూషణం, నాగచంద్రారెడ్డి, విజయ్‌కుమార్, వలరాజు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి పారా ఉదయ్‌కిరణ్

ఖమ్మం నగరానికి చెందిన పారా ఉదయ్ కిరణ్ తన 500 మంది అనుచరులతో కలిసి బైక్ ర్యాలీగా వెళ్లి పారా బ్రదర్స్ నేతృత్వంలో మంత్రి అజయ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ పువ్వాడ గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పారా సాయి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. అజయ్‌కుమార్ అన్ని వర్గాల వారిని అక్కున చేర్చుకుంటున్నారని, కులమతాలు లేకుండా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.

ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. తాను అప్‌డేటెడ్ వర్షన్ అని, తుమ్మల ఓల్డ్ వర్షన్ అని అన్నారు. కేసీఆర్ తర్వాత యూత్ ఐకాన్ కేటీఆర్ రెడీగా ఉండనే ఉన్నాడని, మనకు ఇక తిరుగు లేదని అన్నారు.

### తండాలను పంచాయతీలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే : అజయ్‌కుమార్

రఘునాథపాలెం, నవంబర్ 20: తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ అన్నారు. ఆయన పంగిడి, మంగ్యాతండా, మూలగూడెం, ఎన్‌వీ బంజర, రజబ్‌అలీ నగర్, తండాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఆయా గ్రామాల్లో రోడ్ షో నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకొని తండాలను మరింత అభివృద్ధి చేసుకోవడంలో భాగస్వాములు కావాలన్నారు.


మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**Format C-1**

*(for Candidate to publish in Newspapers, TV)*

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **AJAY KUMAR PUVVADA**
**H.No:-5-7-200/10/8, MAMATHA MEDICAL COLLEGE CAMPUS KHANAPURAM HAVELI, KHAMMAM URBAN, KHAMMAM-507002**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023**

Name of Constituency : **112-KHAMMAM**

I, **AJAY KUMAR PUVVADA** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A)Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | **Charges not framed since High court granted stay on 15.05.2014 in W.P.No: 14519/2014 r/w W.P.M.P No:18032/2014** | **FIR No:277/2014 PS:Khanapuram Haveli** | **-PENDING-** | **34(a) of A.P. Excise Act, 171(E), 188 IPC The flying squad of General Elections 2014 has leveled allegations against me stating that Liquor and cricket kits were found in M.E.S. Old Hostel and Hon'ble High Court has given stay for the same** |

**(B)Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

## బీఆర్ఎస్‌లోకి చేరిన సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి నేత


రాకేశ్ దత్తకు శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

రఘునాథపాలెం, నవంబర్ 21: ఖమ్మం నగరం పాండురంగాపురానికి చెందిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి నేత రాకేశ్ దత్త బీఆర్ఎస్‌లో చేరారు. మంగళవారం మంత్రి హరీశ్‌రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ మేరకు పార్టీలోకి చేరిన రాకేశ్ దత్తను మంత్రి శాలువాతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు. రాకేశ్ దత్త విద్యార్థి నాయకుడిగా ఉంటూనే సామాజిక సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాడు.

## పువ్వాడ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం


ఇంటింటి ప్రచారం చేస్తున్న పువ్వాడ వసంతలక్ష్మి

ఖమ్మం, నవంబర్ 21: ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ ఖమ్మం నగరంలోని 52వ డివిజన్‌లో ఆయన సతీమణి వసంత లక్ష్మి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేసిన అజయ్‌కుమార్‌కు అండగా నిలవాలని కోరారు. డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి కరపత్రం అందజేసి, కారు గుర్తును చూపిస్తూ ఓటు వేయాలని కోరారు.

## వనం కృష్ణవేణికి 'సుజన హిత' బిరుదు


సుజన హిత బిరుదుతో వనం కృష్ణవేణిని సత్కరిస్తున్న దృశ్యం

రఘునాథపాలెం, నవంబర్ 21: ప్రముఖ మహిళా లాయర్, సామాజిక సేవకురాలు డాక్టర్ వనం కృష్ణవేణి 'సుజన హిత' అవార్డు అందుకున్నారు. పలు రంగాల్లో అందించిన సేవలకు గాను ఇటీవలె ఢిల్లీ మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్శిటీ వారు 'మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు'ను ప్రధానం చేశారు. ఈ మేరకు మంగళవారం భక్తరామదాసు కళాక్షేత్రంలో స్వరసుధ మ్యూజిక్ అసోసియేషన్ తన 31వ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ వనం కృష్ణవేణిని 'సుజన హిత' బిరుదుతో సత్కరించింది. హైదరాబాద్‌కు చెందిన ఐఆర్ఎస్ లావుడ్యా జీవన్‌లాల్, నంది పురస్కార గ్రహిత హెచ్‌వీఎల్ ప్రసాద్‌బాబు, కళా పరిషత్ అధ్యక్షుడు ఎన్ రవి, టీవీ నటులు యండీ జమా, కే లక్ష్మణ మూర్తి, డాక్టర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.